# భారత ప్రధాని గా 12 సంవత్సరాల సుసంపన్న పాలన పూర్తి చేసుకున్న మోదీ..




బిజెపి కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ ..

**తెలుగుజ్యోతి, మియాపూర్ జూన్ 11:** ప్రధాని నరేంద్ర మోదీ 12 సంవత్సరాల సుసంపన్న పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శేరిలింగంపల్లి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పాత్రికేయ, మీడియా మిత్రులతో సమావేశం నిర్వహించడం జరిగింది. 12సంవత్సరాల మోదీ పాలన విశ్వాసం, అభివృద్ధి, ప్రజా సంక్షేమం ధ్యేయంగా, వికసిత్ భారత్ లక్ష్యంగా అడుగులు ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలతో, సంస్కరణలతో, అభివృద్ధి పనులతో, వ్యాపార, విద్య, ఉపాధి , వ్యవసాయ ఇలా అన్ని రంగాలకు ,అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన ఘనత బిజెపి కేంద్ర ప్రభుత్వానిది,మన ప్రధాని నరేంద్ర మోదీ దని కొనియాడిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ భారత దేశ ప్రియతమ ప్రధాని మోదీ సుసంపన్న పాలన 12సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శేరిలింగంపల్లి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హాఫీజ్ పేట్ బి.ఎల్. వై హోమ్స్ వద్ద నిర్వహించిన పాత్రికేయ , మీడియా మిత్రులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 సంవత్సరాల మోదీ పాలన విశ్వాసం – అభివృద్ధి – ప్రజా సంక్షేమం ధ్యేయంగా 4,399 రోజులు, 1,05,576 గంటలు వికసిత్ భారత్ వైపు లక్ష్యం గా పనిచేశారన్నారు, తెలంగాణ నుండి 2014 నుండి టాక్స్ ల రూపంలో 1,18 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వానికి వెళ్లగా 1 కోట్లు 80 శాతం తిరిగి తెలంగాణ రాష్ట్ర నీ గ్రాంట్లు రూపంలో ఇవ్వడం జరిగిందన్నారు, కాపిటల్ ఇన్వెస్ట్మెంట్ రూపంలో వడ్డీ లేకుండా ఇప్పటివరకు 9502 కోట్లు, తెలంగాణ రైతులకు పసుపు బోర్డు, రైల్వే బడ్జెట్ 258 కోట్లు ఉంటే ఇప్పుడు 5336 కోట్లు కేటాయించారని , అమృత్ స్టేషన్లు గా 40 రైల్వే స్టేషన్ లు అభివృద్ధి, 1719 కిలోమీటర్ల జాతీయ రహదారులు, 38,927 కోట్లతో అభివృద్ధి, 62000 వేల కోట్లతో పలు అభివృధి పనులకు శంకుస్థాపనలు చేశారన్నారు, ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చినవే అని గుర్తు చేశారు ,ఇవి కాక దేశ వ్యాప్తంగా పీఎం కిసాన్ ద్వారా 11 కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో రూ.4.3 లక్షల కోట్లకు పైగా నేరుగా జమ చేశారన్నారు,ఆహార ధాన్యాల ఉత్పత్తి 71 శాతం పెరిగి 12,000 లక్షల మెట్రిక్ టన్నులు పెరిగింది, పాల ఉత్పత్తి 146 మిలియన్ టన్నుల నుంచి 247 మిలియన్ టన్నులకు పెరుగుదల, కోవిడ్ సమయంలో 99 దేశాలకు వ్యాక్సిన్లు పంపిణీ, జీ-20 సదస్సును విజయవంతంగా నిర్వహణ,గత 12 ఏళ్లలో రూ.70 లక్షల కోట్లకు పైగా విదేశీ పెట్టుబడులు తెచ్చిన ఘనత మోదీది, సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్ ద్వారా దేశ భద్రతపై రాజీపడని పోరాటం, స్వచ్ఛ భారత్ తో శుభ్రత, ఫిట్ ఇండియా తో ఆరోగ్యం పై అవగాహన ,వోకల్ ఫర్ లోకల్, ఆత్మనిర్భర్ భారత్ ద్వారా స్వదేశీ ఉత్పత్తులకు ప్రోత్సాహం, 4 లక్షల కిలోమీటర్లు గ్రామీణ రహదారుల నిర్మాణం, జాతీయ రహదారులు 91 వేల. నుండి 1.46 లక్షల కిలోమీటర్లకు పెరిగిందని, రోజుకు 34 కిలోమీటర్ల రహదారులు నిర్మాణం,చీనాబ్ బ్రిడ్జ్, అటల్ టన్నెల్, పంబన్ బ్రిడ్జ్ వంటి అద్భుత ప్రాజెక్టులు, 164 కి పై వందే భారత్ రైళ్లు ,విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 164కు పెరుగుదల,స్టార్టప్ ఇండియా ద్వారా 2.06 లక్షల స్టార్టప్స్, 120 యూనికార్న్లు, యూపీఐ, డిజిటల్ లావాదేవీలు 12,000 రెట్లు పెరుగుదల మౌలిక సదుపాయాల వ్యయం రూ.2 లక్షల కోట్ల నుంచి రూ.12.2 లక్షల కోట్లకు, ఈ 12 ఏళ్లలో దేశం మారింది. ప్రపంచంలో భారత్ గౌరవం పెరిగింది. రైతు, పేద, మహిళ, యువత జీవితాల్లో మార్పు వచ్చింది, ఇలా ఎన్నో సంక్షేమ పథకాల తో, సంస్కరణలతో, అభివృద్ధి చేస్తున్న ఘనత బిజెపి కేంద్ర ప్రభుత్వానిది, మోదీ ది తెలంగాణలో కూడా అదే అభివృద్ధి వేగం రావా లంటే డబుల్ ఇంజిన్ రావాలన్నా రు, 2047 వికసిత్ భారత్ లక్ష్యం లో తెలం గా ణ ముందు వరుసలో ఉండాలని కోరుకుంటున్నానన్నారు,ఈ కార్యక్రమంలో బల్దా అశోక్, రవీందర్ రావు, ప్రభాకర్ యాదవ్ రాఘవేంద్రరావు, బుచ్చిరెడ్డి, అనిల్ గౌడ్, అజిత్ కుమార్, మహేష్ యాదవ్, జితేందర్, పద్మ, సింధు రెడ్డి ,కాంచన కృష్ణ, దుర్గాప్రసాద్, ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, గుండె గణేష్ ముదిరాజ్, శ్రీశైలం యాదవ్, జజేరావు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు



# శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీకి కృతజ్ఞతాభినందనలు..



**తెలుగుజ్యోతి, మియాపూర్ జూన్ 11:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి చేతులమీదుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన సందర్భంగా మియాపూర్ డివిజన్ లో జరిగిన భారీ బహిరంగ సభ విజయవంతం చేయడంలో తమదైన శైలిలో అభివృద్ధే ధ్యేయంగా, లక్ష్యంగా అహర్నిశలు శ్రమించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజల ప్రియతమనేత, శాసనసభ్యులు అరెకపూడి గాంధీ కి కృతజ్ఞతాభినందనలు తెలిపిన శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్. ఇది ఒక విజయోత్సవ సభ లాగా జరిగింది అని, ఈ శేరిలింగంపల్లి నియోజక వర్గ శాసనసభ్యులు అరెకపూడి గాంధీ ,అభివృద్ధి, చేయవలసిన అభివృద్ధి పనులను సుదీర్ఘం గా ముఖ్యమంత్రి సమక్షం లో బహిరంగ సభలో వివరించిన తీరు అద్భుతంగా ఉంది అని తెలిపారు, దీనికి ముఖ్య కారకులు అయిన మాజీ కార్పొరేటర్స్ కి, నియోజక వర్గ సీనియర్ నాయకులకు, వివిధ కార్పోరేషన్స్ చైర్మన్ల కి, అన్ని డివిజన్స్ నాయకులకు, మహిళా నాయకులకు, కార్యకర్త లకు, ప్రజలకు, మీడియా మిత్రులకు, సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ సృజన కి, వారి సిబ్బంది కి , పోలీస్ డిపార్ట్మెంట్ కి మా హృదయ పూర్వక కృతజ్ఞతలు మియాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ శ్రీకాంత్ కి కృతజ్ఞతాభినందనలు తెలుపుతున్నట్లు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తెలిపారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రధాన్ మంత్రి విశ్వకర్మ పథకం శిక్షణకు ఎంపికైన లబ్ధిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వికారాబాద్ జిల్లా బ్యూరో వి వెంకటేష్ చారి

**తెలుగు జ్యోతి న్యూస్హైదరాబాద్, జూన్ 11:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధాన్ మంత్రి విశ్వకర్మ పథకం కింద శిక్షణకు ఎంపికైన లబ్ధిదారులు నిర్ణీత సమయంలో హాజరై ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని పీఎం విశ్వకర్మ ట్రైనింగ్ సెంటర్ నిర్వాహకులు పిలుపునిచ్చారు. నాంపల్లిలోని గ్రావీఖఖ ట్రైనింగ్ సెంటర్లో త్వరలో శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొనే వారికి ప్రభుత్వ గుర్తింపు కార్డు, ఖణూవీ సర్టిఫికేట్, రూ.15 వేల నుంచి రూ.20 వేల విలువైన ఉచిత టూల్కిట్, శిక్షణకు హాజరైన ప్రతి రోజుకు రూ.500 చొప్పున మొత్తం రూ.3 వేల వరకు స్టైపెండ్, అదనంగా రూ.1,000 వరకు ప్రయాణ భత్యం అందజేయనున్నట్లు వెల్లడించారు. అలాగే స్వయం ఉపాధి, వ్యాపార అభివృద్ధి కోసం కేవలం 5 శాతం వార్షిక వడ్డీతో రూ.1 లక్ష నుంచి రూ.3 లక్షల వరకు బ్యాంకు రుణ సౌకర్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన వారికి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని చీూణజ నుంచి అధికారిక సర్టిఫికేట్ జారీ చేయనున్నట్లు తెలిపారు. శిక్షణ కేంద్రం హైదరాబాద్ నాంపల్లిలోని గోవింద్ వల్లభదాస్ బిల్డింగ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పైన రెండో అంతస్తులో ఉందని, మరిన్ని వివరాల కోసం 9100089252 లేదా 9281118627 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అరుదైన అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పీఎం విశ్వకర్మ ట్రైనింగ్ సెంటర్ (గ్రావీఖఖ), సంగారెడ్డి--హైదరాబాద్.

# సూచించిన డంపింగ్ యార్డుల్లోనే చెత్త, డెబ్రీస్ పారవేయాలని ఆదేశం

ప్రజా ప్రదేశాల్లో వ్యర్థాల పారవేత వల్ల పర్యావరణ కాలుష్యం, ఆరోగ్య సమస్యలు.


నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు.

ఏసీ హెచ్ఎండీఏఎస్ వేణుగోపాల్ రెడ్డి

**తెలుగుజ్యోతి, కొండాపూర్ జూన్ 11:** హైటెక్ ట్రాక్టర్స్ యూనియన్ మరియు రామ్కీ సంస్థ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఏసీ హెచ్ఎండీఏఎస్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నగర పరిసర ప్రాంతాల పరిశుభ్రత పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రభుత్వం గుర్తించి సూచించిన డంపింగ్ యార్డుల్లోనే చెత్త, నిర్మాణ వ్యర్థాలు (డెబ్రీస్) వేయాలని సూచించారు. రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో, చెరువులు మరియు ప్రజా ప్రదేశాల్లో చెత్త, డెబ్రీస్ పారవేయడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు ప్రజారోగ్యానికి కూడా తీవ్ర ముప్పు వాటిల్లుతుందని ఆయన పేర్కొన్నారు. నగర సౌందర్యాన్ని కాపాడేందుకు, పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించి ఎక్కడపడితే అక్కడ చెత్త, నిర్మాణ వ్యర్థాలు వేసే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. హైటెక్ ట్రాక్టర్స్ యూని యన్, రామ్కీ సంస్థ ప్రతి నిధు లు కూడా ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ సూచించిన డంపింగ్ యార్డుల్లోనే వ్యర్థాలను తరలించేందుకు పూర్తి సహకా రం అందిస్తామని తెలిపారు. ఈ సమా వేశంలో డీసీ బాలకృష్ణ, రూపాదేవి, ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, టి. రామ కృష్ణ, హైటెక్ ట్రాక్టర్స్ యూనియన్ అధ్యక్షుడు టి. శ్రీకాంత్, టి. నాగేష్, ఎల్లప్ప, మారన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. పరిశుభ్రమైన నగర నిర్మాణానికి అందరి సహకారం అవసరమని పిలుపు.



# సంతాప సభలో బండారు దత్తాత్రేయ మరియు బిజెపి రాష్ట్ర నాయకులు దేశ్ పాండే.



**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 11 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.** సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణం పి ఆర్ ఎస్ గార్డెన్ లో నిర్వహించిన బిజెపి సంగారెడ్డి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ శ్రీమతి శ్రీకారం పద్మ, కీ,,శే,,కారం వీరన్న వారి సంతాప సభలో పాల్గొన్న మాజీ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ మరియు ఆయనతోపాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వ రావు దేశ్ పాండే, వారితోపాటు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సమగ్ర అభివృద్ధే బిజెపి లక్ష్యం

– డాక్టర్ దాసి నాగరాజు

**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూన్ 11** పేద ప్రజల సామాజిక ఆర్థిక సమగ్ర అభివృద్దే బిజెపి ప్రధాన లక్ష్యం అని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ దాసి నాగరాజు తెలిపారు. రంగారెడ్డి అర్బన్ జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎల్లమ్మబండలో ఎస్సీ బస్తీలో ఏర్పాటు చేసిన 12 సంవత్సరాల నరేంద్ర మోడీ ప్రభుత్వ ఉత్సవాలలో ముఖ్యఅతిథిలుగా ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రవీణ్ బాగిడి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి డాక్టర్ దాసి నాగరాజ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసి నాగరాజు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తూ పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి వారి కుటుంబంలో పెద్దన్నగా మారారని దేశ ప్రధానిగా 12 సంవత్సరాలుగా ఒక్క సెలవు తీసుకోకుండా సేవలందిస్తూ దేశాన్ని ధర్మాన్ని కాపాడే యుగ పురుషుడని ప్రశంసించారు. 4400 రో జులు దేశ ప్రధాని గా పని చేసి అత్యధికకాలం దేశా న్ని పరిపాలించిన తొలి వ్యక్తి గా రికార్డు సంపాదించారని తె లిపారు. కాంగ్రెస్ పార్టీలో అసాధ్యం అనుకున్న అనేక కార్యక్రమాలను సుసాధ్యం చేసిన ఘన చరిత్ర నరేంద్ర మోడీ దని తెలిపారు. చేవెళ్ల డిక్లరేషన్ ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీలను మోసం చేసిందని న్యాయం గా ఎస్సీ సమాజానికి ఖర్చు చేయవలసిన నిధులను కాంగ్రెస్ ప్రభు త్వం దారి మళ్ళిస్తుందని తెలిపారు.కాబట్టి ఎస్సీ సమాజం లో ఉన్న ప్రతి వ్యక్తి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసి భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలిపి రాబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎస్సీ సమాజానికి వస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. డాక్టర్ దాసి నాగరాజును , ప్రవీణ్ బాగ్డి లను ఎస్సీ సమాజ పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి . ఎస్సీ సమాజ పెద్దలు కమలేష్, ప్రకాష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే శంకర్ చొరవతో సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వివాదానికి ముగింపు





**ఈ ప్రాంత ప్రజల సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ కృతజ్ఞతలు: కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే వివాదానికి కారణం: జేఏసీ అధ్యక్షుడు అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి,**

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 11** కొత్తూరు మండలం పరిధిలోనీ సిద్ధాపూర్ పరిసర ప్రాంత ప్రజలను ఆందోళనకు గురిచేసిన డంపింగ్ యార్డ్ ప్రతిపాదనకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో తెరపడిందని కాంగ్రెస్ పార్టీ కొత్తూరు మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, డంపింగ్ యార్డ్ ప్రతిపాదన గురించి తమకు మొదట పత్రికల ద్వారానే తెలిసిందన్నారు.ప్రజల ఆందోళనను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం నిరంతరం ఒత్తిడి తీసుకొచ్చామని, ప్రజల మనోభావాలను గౌరవించిన ఎమ్మెల్యే శంకర్ సమస్యను సానుకూలంగా పరిష్కరించారని తెలిపారు. డంపింగ్ యార్డ్ సమస్యతో పాటు లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు అంశంలోనూ ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపారని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలందరూ ఆయనకు రుణపడి ఉంటారని అన్నారు.డంపింగ్ యార్డ్ జేఏసీ అధ్యక్షుడు అంబటి ప్రభాకర్ మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్లే ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. టీజీఐఐసీకి భూములు కేటాయించే సమయంలో వాటి వినియోగంపై స్పష్టత ఇవ్వకపోవడంతోనే డంపింగ్ యార్డ్ ప్రతిపాదన వచ్చిందని తెలిపారు. అప్పుడే పూర్తి వివరాలు వెల్లడించి ఉంటే ప్రజల్లో గందరగోళం నెలకొనేదే కాదన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాంతంలో కాలుష్య రహిత పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుకుంటున్నామని చెప్పారు. కొత్తూరు సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ, ప్రతిపక్షాలు కావాలనే కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేశాయని విమర్శించారు. చివరకు ఎమ్మెల్యే శంకర్ చొరవతో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయం వెలువడిందని అన్నారు.ఈ సమావేశంలో నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్, సర్పంచులు గోవింద్ నాయక్, మంకాల శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు పసుల బుచ్చయ్య, ఎస్ బి పల్లి గ్రామపంచాయతీ మాజీ కోఆప్షన్ నెంబర్ లింగారం సురేష్ గౌడ్, రంగాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆకుల జ్ఞానేశ్వర్, గూడూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్ధు గౌడ్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గెలుపే మా గెలుపు.. డంపింగ్ యార్డ్ రద్దుతో గ్రామాల భవిష్యత్‌కు భరోసా:

**వై యం తాండ గ్రామ సర్పంచ్ గోవింద్ నాయక్**



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 11** కొత్తూరు మండల పరిధిలోని సిద్ధాపూర్ ప్రాంతంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ రద్దు కావడం ప్రజల ఐక్య పోరాటానికి దక్కిన విజయమని వై.యం తాండ గ్రామ సర్పంచ్ గోవింద్ నాయక్ పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, భవిష్యత్ జీవ న విధానంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉండేదని ఆయన అన్నారు గ్రామాల ప్రజల అభిప్రాయా లను గౌరవిస్తూ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమింపజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆందోళనలు, సమస్యలను అర్థం చేసుకుని సరైన నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ నిర్ణయంతో వై.యం తాండతో పాటు పరిసర గ్రామాల ప్రజల్లో ఆనందం నెలకొందని, గ్రామాల భవిష్యత్‌కు భరోసా లభించిందని గోవింద్ నాయక్ తెలిపారు. ప్రజల గెలుపే తమ గెలుపని, గ్రామాల అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## డంపింగ్ యార్డ్ రద్దుతో గ్రామాల్లో సంబరాలు.. ఎమ్మెల్యే శంకర్ చిత్రపటానికి పాలాభిషేకం

**గ్రామ సర్పంచ్లు**



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 11** కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదన రద్దు కావడంతో పలు గ్రామాల ప్రజలు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. ఈ సందర్భంగా పెంజర్ల గ్రామ సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో సిద్ధాపూర్, కోడిచర్ల, కోడిచర్ల తాండా, వైఎం తాండా, పెంజర్ల, ఇన్ముల్, నర్వ గ్రామాలకు చెందిన ప్రజలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి తమ కృతజ్ఞతలను తెలియజేశారు.ఈ సందర్భంగా ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ, డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో గ్రామాలకు ఎదురయ్యే పర్యావరణ కాలుష్యం, భూగర్భ జలాల కలుషితం, ప్రజారోగ్య సమస్యలు వంటి ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడేందుకు ఎమ్మెల్యే శంకర్ తీసుకున్న చొరవ అభినందనీయమని అన్నారు. ప్రజల అభిప్రా యాలను గౌరవించి డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను రద్దు చేయించడం ఆయన ప్రజాపక్ష వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు.

# సంగారెడ్డి జిల్లా బిజెపి కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ





**తెలంగాణ రాష్ట్ర బిజెపి రాష్ట్ర కార్యాలయ సభ్యులు రాజేశ్వరరావు దేశ్ పాండే.**

**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 11 సంగారెడ్డి తెలుగు జ్యోతి ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా బిజెపి కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ 12 సంవత్సరాలు పాలన పురస్కరించు కున్న సందర్భంగా సంగారెడ్డి జిల్లా బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొనడం జరిగింది. గడచిన 12 ఏళ్లలో పేదల సంక్షేమ0 పరమ వాదిగా మోదీ దేశంలో సుపారి పాలనను అందిస్తు_న్నారన్నారు. ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘకాలం పాటు నిరంతరాయంగా సేవ చేసిన దేశ ప్రధాని మోడీ గా సరికొత్త చరిత్రను సృష్టించారు అని దత్తాత్రేయ తెలియ జేశారు. అట్టడుగు వర్గాల సంక్షేమం, అంత్యోదయ నుండి దేశ రక్షణ, డిజిటల్, విప్లవం ఆర్థిక సంస్కరణల వరకు ప్రతి రంగంలోనూ భారత్ నిలిపిన ఘనత మోదీ గారికి దక్కిందన్నారు. మన గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో 2047 నాటికి వికసిద్భారత్ లక్ష్యం సాధన దిశగా ముందుకు సాగుతుందన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదారి అంజి రెడ్డి , బిబి పాటిల్ మాజీ పార్లమెంట్ సభ్యులు, రాజేశ్వరరావు దేశ్పాండే బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ కే జగన్, బిజెపి నాయకులు మాణిక్ రావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## చేగూర్‌లో ఘనంగా పబ్బే చంటి, సోలిపేట్ తేజ జన్మదిన వేడుకలు

**ఉప సర్పంచ్ శివశంకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు**




**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 11** నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో యువకులు పబ్బే చంటి, సోలిపేట్ తేజ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ ఉప సర్పంచ్ ఆవులమంద శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు పాల్గొని చంటి, తేజలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించగా గ్రామ యువత పెద్ద సంఖ్యలో హాజరై సందడి చేశారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం మార్కెట్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మాద్రి పృథ్వీరాజ్.**

**సంగారెడ్డి జిల్లా** పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ యార్డును ఈరోజు ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివా నందం, వైస్ చైర్మన్ ఎం రాజశేఖర్, మరియు బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి సందర్శించి జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. రూపాలు 20.46 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 172 నూతన దుకాణాల సముదాయం పనులను పురోగతిని పరిశీలించి, నిర్మాణ పనులను ప్రాధిపతి కన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పటాన్చెరు ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో మార్కెట్ యార్డును ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్ద మనీ ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని మేకల నుండి, చేపల మార్కెట్ ఏర్పాటు తోపాటు ఆధునిక స్లాటర్ హౌస్, ఎస్ టి పి ప్లాంట్, నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్ ప్రాంగణంలో పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టి రైతులు వ్యాపారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో , బి ఆర్ ఎస్ యువ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ రవీంద్ర , మార్కెట్ కార్యదర్శి సునీల్, శ్రీధర్ చారి, వంగరి అశోక్, చందు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

